అన్నదాతలకు యూనికోడ్..



రైతుల వివరాలు నమోదు చేస్తున్న వ్యవసాయ శాఖ ఉద్యోగి

కేంద్ర పథకాల అమలుకు తప్పనిసరి

- చకచకా సాగుతున్న రైతుల నమోదు

ఏన్కూరు: ఆధార్‌తో దేశంలోని ప్రతీ పౌరుడికి గుర్తింపు ఇచ్చినట్లుగానే ప్రతీ రైతుకు 11 నంబర్లతో విశిష్టసంఖ్య (యూనికోడ్)ని కేటాయించాలని కేంద్రం నిర్ణయించింది. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజ్ చేయాలనే సంకల్పంతో కేంద్రం ప్రభుత్వ సహకారంతో ఈ ప్రాజెక్టు చేపట్టారు. భూమి ఉన్న ప్రతీ రైతు తనకు ఉన్న భూములకు సంబంధించిన వివరాలతో కూడిన సమాచారంతో ఈ నమోదు కార్యక్రమం నిర్వహించబడుతుంది. రెవెన్యూశాఖ వద్ద ఉన్న భూ యాజమాన్య వివరాలను ప్రామాణికంగా తీసుకుని ఈ రైతులకు ఫార్మర్ ఐడీ కేటాయిస్తారు. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు రైతు రిజిస్ట్రేషన్ అనుసంధానం చేస్తారు. పీఎం కిసాన్ లబ్ధిదారులకు తదుపరి విడత లబ్ధిపొందుటకు ప్రామాణికంగా ఫార్మర్ రిజిస్ట్రీలో తప్పనిసరి చేస్తూ కేంద్రం ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. రైతు విశిష్ట సంఖ్యను(ఫార్మర్ ఐడీ) పొందుటకు ఆధార్, భూ యాజమాన్య పాస్ పుస్తకం, ఆధార్‌కు లింక్ చేయబడిన మొబైల్ నంబర్ తీసుకుని సమీపంలోని వ్యవసాయ అధికారి లేదా వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి ఫార్మర్ ఐడీకి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. రాష్ట్ర ప్రభుత్వం సంబంధించిన పథకాలు అయిన రైతుభరోసా, రుణమాఫీ తదితర రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు ఫార్మర్ రిజిస్ట్రీకి ఎలాంటి సంబంధం లేదు.

పాస్‌పుస్తకం ఉన్న రైతులంతా...



మండలంలో పట్టాదారు పాస్‌పుస్తకం కల్గిన రైతులు ఫార్మర్ రిజిస్ట్రి చేయించుకోగలరు. మండలంలో 45 రోజులు ఫార్మర్ రిజిస్ట్రీ కొనసాగుతుంది. మండలంలో 9,069 మంది రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ కొరకు ఆన్‌లైన్‌లో వచ్చినవి. వీటిలో 4,923 మంది రైతుల నమోదు చేసుకొన్నారు. ఇంకా 4,958 నమోదు చేసుకోవాల్సి ఉంది. వీరు త్వరలో చేసుకోవాలని వ్యవసాయశాఖ తరుపున కోరుతున్నాం.

– ఆర్.బాలకృష్ణ, ఏఈఓ, తిమ్మారావుపేట

ఎంపీటీసీ స్థానాల డ్రాఫ్ట్ నోటిఫికేషన్ విడుదల

కల్లూరురూరల్: కల్లూరు మండలంలో ఎంపీటీసీ స్థానాలకు సంబంధించి డ్రాఫ్ట్ నోటిఫికేషన్‌ను ఎంపీడీఓ దాసరి చంద్రశేఖర్ విడుదల చేశారు. మండలంలో 18 ఎంపీటీసీ స్థానాలు ఉండగా, కల్లూరు మున్సిపాలిటీ ఏర్పాటుతో ఈ సంఖ్య 13కు తగ్గింది. దీంతో స్థానాల వారీగా పరిధి, ఓటర్ల వివరాతో డ్రాఫ్ట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. దీనిపై అందే అభ్యంతరాలను పరిష్కరించాక తుది జాబితా విడుదల చేస్తారు.

రైతులకు సూచనలు

తల్లాడ: మండలంలోని మల్లారం గ్రామంలో బుధవారం పత్తి రైతులకు వ్యవసాయ విస్తరణాధికారి సాయికుమార్ చీడపీడల నివారణకు సూచనలు చేశారు. పత్తిలో ఆశించే తెల్లదోమ నివారణకు వేపనూనె పిచికారీ చేయాలన్నారు. అలాగే యూరియా, డీఏపీకి బదులుగా నానో యూరియాను వాడాలన్నారు.

ఆయిల్ పాం, అపరాలు సాగు చేయండి

- ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి

సత్తుపల్లిటౌన్: రైతులు వరి మాత్రమే కాకుండా అపరాలు, ఆయిల్ పాం పంటలు సాగు చేసి వ్యవసాయంలో లాభాలు పొందాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి అన్నారు. జాతీయ ఆహార భద్రత పథకం ద్వారా సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి మండలాలకు మంజూరైన 32 ప్యాకెట్ల మినుము, 16 ప్యాకెట్ల కంది విత్తనాలను నూరు శాతం రాయితీపై స్థానిక క్యాంపు కార్యాలయంలో బుధవారం రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం రైతు భరోసా, రైతుబీమా, రుణమాఫీ వంటి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని, సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతాంగం ఎల్లప్పుడు అండగా నిలవాలన్నారు. నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్, గాదె చెన్నారావు, ఎండి.కమల్‌పాషా, అధికారులు వై.శ్రీనివాసరావు, రామ్మోహన్, ఏవీఎస్ ప్రసాదరాజు, ఏఈఓలు నరేష్, సాయి, వాసంతి పాల్గొన్నారు.



సత్తుపల్లిటౌన్: విత్తనాలు అందజేస్తున్న ఎమ్మెల్యే రాగమయి

పెనుబల్లి: ప్రతీ ఒక్కరు తమకు నచ్చిన వారికి బహుమతిగా ఒక మొక్కను నాటాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి అన్నారు. ఈ మేరకు అటవీశాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని మండాలపాడు మందాకిని నర్సరీని ఆమె పరిశీలించి అన్ని గ్రామాలకు మొక్కలు అందజేయాలన్నారు. నాయకులు దయానంద్ విజయ్‌కుమార్, వెంకటేశ్వరరావు, చీకటి రామారావు, మాధవరావు, కిషోర్, మాళోతు రాధాకృష్ణ, పొట్లపల్లి వెంకటేశ్వరరావు ఉన్నారు.

తప్పులు లేకుండా ఓటర్ల జాబితాలు



మాట్లాడుతున్న ఆర్డీఓ రాజేందర్ గౌడ్

తల్లాడ: ఓటర్ల లిస్టుల్లో తప్పులు లేకుండా తయారు చేయాలని ఆర్డీఓ ఎల్.రాజేందర్‌గౌడ్ అన్నారు. తల్లాడ జెడ్పీ పాఠశాలలో బుధవారం జరిగిన బీఎల్‌ఓల శిక్షణలో ఆయన మాట్లాడారు. ఓటర్ల జాబితాలు తయారుచేసే విధానంపై వివరించారు. అనంతరం బిల్లుపాడు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లను ఆర్డీఓ పరిశీలించారు. ఇళ్ల బిల్లులను అవకతవకలు లేకుండా నిరుపేదలు నిర్మించుకునే విధంగా ప్రభుత్వ సాయం అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా ఆంజనేయాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సురేష్‌బాబు, ఇన్‌చార్జి తహసీల్దార్ బాబ్జీప్రసాద్, ఆర్ఐలు భాస్కర్, ఖాజా మొయినుద్దీన్, ఎన్నికల డీటీ ఇమ్రాన్, సీనియర్ అసిస్టెంట్ అశోక్, మాస్టర్ ట్రెయినీలు చెన్నకేశవరెడ్డి, మధుసూదనచారి, జక్కంపూడి కిషోర్, రామప్పారావు తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మె విజయవంతం..

కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని కోరుతూ కార్మిక సంఘాలు చేపట్టిన సార్వత్రిక సమ్మె బుధవారం విజయవంతమైంది. ఈ సందర్భంగా భారీ ర్యాలీలు, మానవహారాల ప్రదర్శన నిర్వహించారు. ఈ మేరకు విద్యుత్, సింగరేణి ఉద్యోగులు, ఆర్టీసీ కార్మికులు సమ్మెకు సంఘీభావం తెలిపారు.

– సాక్షి నెట్‌వర్క్



మధిర: నిరసన తెలుపుతున్న ఆర్టీసీ కార్మికులు



వైరా: ర్యాలీ నిర్వహిస్తున్న అఖిల పక్ష నాయకులు



సత్తుపల్లి: కార్మిక సంఘాల నిరసన..



సత్తుపల్లిరూరల్: విద్యుత్ ఉద్యోగుల నిరసన..



తల్లాడలో..



ముదిగొండలో..



ఏన్కూరులో..



కల్లూరు: టీయూసీఐ ఆధ్వర్యంలో..



బోనకల్‌లో..



ఎర్రుపాలెంలో..



చింతకానిలో..



కారేపల్లిలో..



కొణిజర్లలో..



పెనుబల్లిలో..

క్లుప్తంగా

స్వయం ఉపాధి కల్పించడమే లక్ష్యం

వైరా: యువతకు స్వయం ఉపాధి కలిపించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ అన్నారు. బుధవారం వైరా క్యాంపు కార్యాలయంలో గరుడ స్వచ్ఛంద సంస్థ వారి ఆధ్వర్యంలో డిజిటల్ ఆరోగ్య మిత్ర హెల్త్ కో ఆర్డినేటర్ ఉపాధి అవకాశాలను సంబంధించిన పోస్టర్లను ఆయన సంస్థ ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో 150 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ మేనేజర్ నరసింహారావు, వైరా ఎస్సై పి.రామారావు, కాంగ్రెస్ నాయకులు సూరంపల్లి రామారావు, సీతారాములు, నరసింహారావు, శ్రీనివాసరావు, రాజశేఖర్, నరేందర్ గోపీ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి తహసీల్దార్‌గా రమేష్



కారేపల్లి: సింగరేణి తహసీల్దార్‌గా అనంతుల రమేష్‌ను నియమితులయ్యారు. కల్లూరు రెవెన్యూ డివిజనల్‌లో డీఏఓగా పని చేస్తున్న రమేష్ సింగరేణి మండలానికి బుధవారం బదిలీపై వచ్చారు. ఇక్కడ తహసీల్దార్‌గా విధులు నిర్వర్తించిన ఎస్.సంపత్‌కుమార్ బదిలీపై మహబూబాబాద్ జిల్లాకు వెళ్లగా ఆయన స్థానంలో రమేష్ బాధ్యతలు స్వీకరించారు.

ఉసిరికాయలపల్లి విద్యార్థికి బంగారు పతకాలు



దాసరి సంధ్య

కారేపల్లి: మండలంలోని ఉసిరికాయలపల్లికి చెందిన దాసరి సంధ్య కాకతీయ యూనివర్సిటీ నుంచి బంగారు పతకాలు సాధించింది. ఇటీవల వరంగల్‌లో జరిగిన స్నాతకోత్సవంలో ఆమె గవర్నర్ చేతుల మీదుగా పతకాలు స్వీకరించింది. సన్నకారు రైతు కుటుంబమైన దాసరి మల్లయ్య – మంగమ్మ పెద్దకుమార్తె అనూష ఎంబీఏ చేయగా, రెండో కూతురైన సంధ్య కేయూ పరిధి ఖమ్మంలోని మహిళా కళాశాలలో ఎంఏ(ఎకనామిక్స్) చేసి ప్రతిభ కనబరిచింది.

నారుమడి ధ్వంసంపై రైతు ఆవేదన

కారేపల్లి: నారుమడిని ట్రాక్టర్‌తో దున్ని ధ్వంసం చేశారంటూ ఓ రైతు తన ఆవేదనను సెల్ఫీ వీడియోలో వెల్లడించగా సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. మండలంలోని ఉసిరికాయలపల్లికి చెందిన బోడ హీరాలాల్ తన పొలంలో వేసిన నారుమడిని బంధువులు కక్షపూరితంగా దున్ని ధ్వంసం చేశారని ఆరోపించారు. దీన్ని తట్టుకోలేక ఆత్మహత్య చేసుకోవాల్సిన పరిస్థితి ఎదురైందని వాపోయాడు. బంధువుల చేపల చెరువులో విషం కలపడానికి తనకేం సంబంధం లేదని చెప్పినా వినకుండా కక్ష కట్టారని వెల్లడించాడు.

వితరణలు..



కుట్టుమిషన్ అందజేత..

వైరా: మండల ఆర్యవైశ్య మహాసభ వారి ఆధ్వర్యంలో బుధవారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. దాతల సహకారంతో వైరాకు చెందిన బుస్సా రాంబాబు కుటుంబానికి రూ.24 వేలు ఆర్థిక సాయం అందించారు. పాఠశాల విద్యార్థులకు యూనిఫాం అందజేశారు. నరహరి తేజస్విని అనే పేద మహిళకు కుట్టు మిషన్ అందజేశారు. మహాసభ మండల అధ్యక్షుడు మిట్టపల్లి కిరణ్‌కుమార్, వనమా విశ్వేశ్వరరావు, డాక్టర్ పెరుమాళ్ల కృష్ణమూర్తి,వెంకటేశ్వరరావు,శ్రీనివాసరావు, ప్రసాద్, సత్యంబాబు, కృష్ణమూర్తి, రవి, రంగా, శివ, జగదీష్, రామకృష్ణ, జనార్దన్, రమణ ఉన్నారు.

విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు..



ప్లేట్లు, గ్లాసులతో విద్యార్థులు

సత్తుపల్లిరూరల్: మండలంలోని గంగారం ప్రాథమిక పాఠశాల, పాకలగూడెంలోని మండల పరిషత్ పాఠశాలల్లోని విద్యార్థులకు సుధా హెర్బల్ ఛారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ డాక్టర్ కొనకళ్ల సుధారాణి ప్లేట్లు, గ్లాసులు కొనకళ్ల సుధారాణి పంపిణీ చేశారు. హెచ్ఎం వీవీఆర్ నాగమణి, ఉపాధ్యాయులు వై.రామకృష్ణ, జయ, డి.లావణ్య, కె.బ్రహ్మయ్య, ఇంద్రారెడ్డి, వీరన్న పాల్గొన్నారు.

పాఠశాలకు వాటర్ ప్యూరిఫయర్..

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని ఎన్టీఆర్‌నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మినరల్ వాటర్ ప్యూరిఫయర్‌ను ఉపాధ్యాయుడు కంభంపాటి వెంకటేష్ ఏర్పాటు చేశారు. హెచ్ఎం శ్రీనివాస్ చౌదరి, ఉపాధ్యాయులు సుధాకర్‌రెడ్డి, లాల్‌అహ్మద్, శేషుకుమార్, నర్సింహారావు, విజయ, విద్యార్థుల తల్లిదండ్రులు వెంకటేష్‌ను అభినందించారు.

సంక్షిప్తంగా..

బదిలీ ఉద్యోగికి సన్మానం

మధిర: మధిర రైల్వే స్టేషన్‌లో పాయింట్స్‌మెన్‌గా పనిచేసిన కటారపు కృష్ణయ్య బదిలీ అవుతుండగా బుధవారం ఆయన్ని సన్మానించారు. రైల్వే ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ దుర్గారావు, సూపరింటెండెంట్ సుధీర్ బాబు, కృష్ణారావు, మనోజ్ కుమార్ ఉన్నారు.

'చర్చి స్థలంలో ఇంటి నిర్మాణం వద్దు'

సత్తుపల్లి: సత్తుపల్లి ఎన్టీఆర్‌నగర్‌లోని క్రీస్తు సంఘం చర్చి వద్ద ప్రభుత్వం కేటాయించిన స్థలంలో పాస్టర్ అలవాల కరుణాకర్ ఇల్లు నిర్మించుకుంటున్నారని నడ్డి ఆనందరావు, తడికమళ్ల ప్రకాశ్‌రావు ఆరోపించారు.ఈమేరకు బుధవారం వారు మాట్లాడుతూ రూ.కోటి విలువైన స్థలంలో ఇంటి నిర్మాణంతో పండగల సమయాన ఇబ్బందులు వస్తాయన్నారు. ఈ విషయమై కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు చెప్పారు. మాజీ కౌన్సిలర్ ఎస్.కే.చాంద్‌పాషా, పురుషోత్తం, భూషణం ఉన్నారు.

భద్రాద్రి ఈఓపై దాడికి నిరసన

పెనుబల్లి: భద్రాచలం రామచంద్రస్వామి ఆలయ ఈఓపై దాడిని ఖండిస్తూ మండల పరిధిలోని నీలాద్రీశ్వరాలయ సిబ్బంది నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కారేపల్లి: భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానం ఈఓ ఎల్.రమాదేవి పై దాడికి నిరసనగా కారేపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం (సంత గుడి) సిబ్బంది నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన తెలుపుతూ విధులకు హాజరయ్యారు. ఆలయ జూనియర్ అసిస్టెంట్ మూడ్ మోహన్‌చౌహాన్, అర్చకులు సతీష్ శర్మ ఉన్నారు.

'బీజేపీ మతోన్మాదంతో ప్రమాదం'

వైరా: బీజేపీ మతోన్మాదంతో చేస్తున్న పాలనతో దేశానికి భవిష్యత్‌లో పెనుముప్పు రాబోతుందని సీపీఐ జాతీయ సమితి సభ్యుడు బాగం హేమంతరావు, జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ అన్నారు. బుధవారం వైరాలోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన పార్టీ మండల మహాసభలో వారు మాట్లాడుతూ... సీపీఐ శత జయంతి వేడుకలు డిసెంబర్ 16న చేయబోతున్నట్లు తెలిపారు. అనంతరం పార్టీ మండల కార్యదర్శిగా యామాల గోపాలరావు, సహాయ కార్యదర్శిగా మూతా కొండలతో పాటు 23 మంది కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అంతకు ముందు శ్రీనివాసరెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన స్మారక స్థూపాన్ని ఆవిష్కరించారు. నియోజకవర్గ ఇన్‌చార్జి యర్రా బాబు, నాయకులు వెంకటేశ్వరరావు ఉన్నారు.

పీహెచ్‌సీలో ముగ్గురికి సుఖ ప్రసవం

ఎర్రుపాలెం: మండలంలోని బనిగండ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గడిచిన 24 గంటలలో వ్యవధిలో ముగ్గురు గర్భిణులకు సుఖప్రసవాలు అయినట్లు వైద్యాధికారి ప్రశాంత్ తెలిపారు. ఈ మేరకు తల్లులు, బిడ్డలు ఆరోగ్యంగా ఉన్నారన్నారు. వైద్యులు డాక్టర్ రంజిత్,కార్తీక్, లక్ష్మి లోహిత, అశ్విని, సిబ్బంది ఉన్నారు.

ఫిజియోథెరపీ సేవలు

పెనుబల్లి: మండల వనరుల కేంద్రంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఫిజియోథెరపీ సేవలు అందజేస్తున్నట్లు ఎంఈవో సత్తెనపల్లి సత్యనారాయణ తెలిపారు. ప్రతీ సోమ, బుధవారం తల్లిదండ్రులు పిల్లల్ని తీసుకొచ్చి సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సైబర్ నేరాలపై అవగాహన

తల్లాడ: సైబర్ నేరాలపై మండలకేంద్రంలో బుధవారం ఎస్సై వెంకటకృష్ణ అవగాహన కల్పించారు. ఈ మేరకు సైబర్ నేరాలు జరిగిన వెంటనే పోలీస్‌స్టేషన్‌కు గాని, సైబర్ క్రైంకు తెలపాలని, ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు.

మొబైల్ టెక్నీషియన్ అసోసియేషన్ ఏర్పాటు

మధిర: మధిర పట్టణంలోని మెయిన్ రోడ్డులో ఉన్న పుల్లఖండం కాంప్లెక్స్ హాల్లో బుధవారం మొబైల్ షాప్ ఓనర్స్, వర్కర్స్ సమావేశమై మొబైల్ టెక్నీషియన్ అసోసియేషన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా కంచర్ల ఆనంద్ కుమార్, ఉపాధ్యక్షులుగా వంశీ, జొన్నల శివారెడ్డి, కార్యదర్శిగా సుమన్ కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. సురేష్, చారి, బాజీ, హరికృష్ణ, మాణిక్యాలరావు ఉన్నారు.

మంత్రి సీతక్క జన్మదిన వేడుకలు

వైరా: రాష్ట్ర మంత్రి సీతక్క జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ మిషన్ భగీరథ వర్కర్స్ యూనియన్ ఐఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు తలారి రాములు, వైరా డివిజన్ అధ్యక్షుడు పర్సారవి, జిల్లా సహాయ కార్యదర్శి కె.నాగేశ్వరరావు కేక్ కట్ చేశారు. రాజాబాబు, రత్నం, అక్రమ్, గోపి, సైదులు ఉన్నారు.

అన్నదానం

మధిర: మధిర పట్టణంలోని శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి ఆలయంలో బుధవారం ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. కొప్పవరపు బాల కోటేశ్వరరావు, కోట నరేష్ ఆర్థికసాయంతో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అన్నదాన కమిటీ నిర్వాహకులు కోనా జగదీష్ తదితరులు ఉన్నారు.